

చేవెళ్ల మండల కేంద్రంలోని కెవిఆర్ గ్రౌండ్‌లో ఈ నెల 23న అమిత్ షా పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం పరిశీలిస్తున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ

### - మంత్రి మల్లారెడ్డి రాక

**శామీర్‌పేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేయటం జరుగుతుందని, దీనికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేస్తున్నట్లు శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు తెలిపారు. బుధవారం ఉదయం 9.30గంటలకు శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంకు మంత్రి మల్లారెడ్డి విచ్చేసి లబ్దిదారులకు చెక్కులను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. మండల పరిధిలోని మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,నాయకులు పాల్గొనటం జరుగుతుందని లబ్దిదారులు సకాలంలో పాల్గొనాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కోరారు.
..మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేయటానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి బుధవారం ఉదయం 9.30గంటలకు విచ్చేస్తున్నందున మండలానికి చెందిన పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అందరు పాల్గొనాలని శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ సూచించారు. ఎంపిపి,జడ్పీటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు,వార్డుసభ్యులు, సొసైటీ డైరక్టర్లు, అధికార పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్ పేర్కొన్నారు.

## టిఎన్‌జిఓస్ ఉద్యోగుల సభ్వత్వ రుసుంను అందించిన జిల్లా అధ్యక్షులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ ఉద్యోగుల సభ్యత్వ రుసుం (చెక్కు) ను రాష్ట్ర టిఎన్‌జిఓస్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌లకు జిల్లా ఉద్యోగుల జెఎసి చైర్మన్, మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయంకు వెళ్లి జిల్లా నుంచి 2023సంవత్సరం టిఎన్‌జిఓస్ ఉద్యోగుల నుంచి సభ్యత్వంకు సంబంధించి రాష్ట్ర కమిటీకి రుసుం చెక్కును అందజేసినట్లు ఆయన వివరించారు. టిఎన్‌జిఓస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా టిఎన్‌జిఓస్ కమిటీ కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని టిఎన్‌జిఓస్ ఉద్యోగుల నుంచి సేకరించిన సభ్యత్వ రుసుంను రాష్ట్ర కమిటీ బాధ్యులకు జిల్లా కమిటీ తరపున ఆయన అందజేశారు.



మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ ఉద్యోగుల సభ్యత్వ రుసుం చెక్కును రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్‌కు అందజేసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్

# ఇంటి దొంగల అవినీతి

**-కలెక్టరేట్‌లో తిష్ట వేసిన తిమింగళాలు**
**న-కీలకశాఖల అధికారుల లంచావతారం**
**న-దిద్దుబాటు చర్యలకు దిగనున్న కలెక్టర్ ?**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ పేరు చెబితే టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ కార్యదర్శులు హడలెత్తిపోతున్నారు. కానీ కలెక్టరేట్‌లో తిష్టవేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మాత్రం ఏ మాత్రం జడవకుండా అవినీతిపాలన సాగిస్తున్నారు. పలు కీలకశాఖల అధికారులపై ఫిర్యాదులు వచ్చినా వారిలో మార్పు కనిపించడం లేదు. పైగా దర్జాగా లంచం కావాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకు సాక్ష్యంగా మంగళవారం విద్యా మౌళిక సదుపాయాల కల్పన విభాగంలో ఇంజనీరింగ్ సెక్షన్ సిబ్బంది అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కారు. రూ.5 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కొత్త కలెక్టరేట్ ప్రారంభించిన తర్వాత మొదటి ఏసీబీ కేసు కావడం గమనార్హం. ఇదొక్కశాఖకే అవినీతి పరిమితం కాలేదు. రెవెన్యూశాఖలో అవినీతి వేళ్లూనుకుపోయింది. సాక్ష్యాత్తూ ఓ అధికారి తమ వద్ద లంచం తీసుకున్నారంటూ ఓ మున్సిపల్ కౌన్సిలర్ లిఖితపూర్వకంగా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కానీ ఇప్పటి వరకు సదరు అధికారిపై విచారణ జరిపిన దాఖలాలు కనిపించలేదు. జిల్లాలో పలు రెవెన్యూ కార్యాలయాలలో భూముల రిజిస్ట్రేషన్‌కు భారీగా లంచాలు వసూలు చేస్తున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతి ఎకరా రిజిస్ట్రేషన్‌కు రూ.వెయ్యి నుంచి 2 వేల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. భూముల విలువ ఆధారంగా లంచాల వసూలు కూడా రెట్టింపు స్థాయిలో ఉంటుందని చెబుతున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్న వారిలో కొంతమంది వసూళ్లపర్వంగా సాగిస్తున్నారని సమాచారం. ఈ డబ్బును అధికారులకు కూడా పంచి పెడుతున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నా ఏనాడూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం విచారకరమని రైతులు వాపోతున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లోనూ విపరీతమైన అవినీతికి ఆస్కారం ఉందంటున్నారు. నాలుగైదు నెలల క్రితం తాండూరు సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. అయినా జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఆగడం లేదని విమర్శలు వస్తున్నాయి. అటవీ, ఆర్‌అండ్‌బిశాఖల్లో ఎన్‌వోసీలు ఇచ్చేందుకు భారీగా లంచాలు వసూలు చేస్తున్నారని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇంజనీరింగ్ పనులు చేసే కాంట్రాక్టర్ల వద్ద విపరీతంగా పర్సెంటేజీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు వైద్యుల నియామకం మొదలుకుని పోస్టింగ్‌ల సమయంలోనూ కొంతమంది అధికారులు వేధింపులు చోటు చేసుకున్న సంఘటనలూ వెలుగు చూశాయి. ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతూనే ఉంది. ట్రాక్టర్‌కు రూ.600 చొప్పున చెల్లించి ఇసుక తీసుకోవాలని కలెక్టర్ సూచించినా తాండూరు, పరిగి, కొడంగల్ ప్రాంతాల్లో రాత్రింబవళ్లు ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. దీన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసు, మైనింగ్ యంత్రాంగం జాడ కనిపించడం లేదు. ఈ అధికారులు ఇసుక అక్రమ రవాణాను ఎందుకు నిలువరించడం లేదోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో అక్రమ మైనింగ్ జోరుగా సాగుతోంది. కొత్త లీజులు లేకున్నా నాపరాళ్లు, సుద్ద, ఎర్రమట్టి వంటి ఖనిజాలు తరలిస్తున్నారు. మైనింగ్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు చేసి తమ జోలికి రాకుండా బెదిరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ జిల్లాలో పనిచేసేందుకు మైనింగ్ అధికారులు భయపడుతున్నారు. కర్నాటక నుంచి రాయల్టీ లేకుండా తాండూరు వైపు నాపరాయి లారీలు వస్తున్నా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. జిల్లాలో గతంలో లేనంతగా ఏసీబీ దాడులు జరుగుతున్నా ఆయాశాఖల్లో మాత్రం లంచావతారులు వేళ్లూనుకుపోయి సర్కారుకే సవాలు విసురుతున్నారు. ఇప్పటికైనా కలెక్టరేట్‌లో తిష్టవేసిన అవినీతి అధికారుల భరతంపట్టాలని అంటున్నారు.

## కెటిఆర్‌ను కలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

### - మున్సిపాలిటీలకు మరికొన్ని నిధులు కేటాయించాలని వినతి



మంత్రులను కలిసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలను మంగళవారం హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాయలంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి మంత్రి కేటీఆర్‌కు వివరించారు. అదేవిధంగా షాద్‌నగర్, కొత్తూరు మున్సిపల్ పరిధిలో జరగాల్సిన అభివృద్ధి పనులకు మరికొన్ని నిధులు కేటాయించాలని, మున్సిపాలిటీల అభివృద్ధి మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ సీనియర్ నాయకుడు దేవేందర్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి

### -చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి సూచన



జాతీయ రహదారిపై రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షిస్తున్న ఎంపి రంజీత్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

జాతీయ రహదారి పనులను వెగవంతం చేయాలని చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి సూంచించారు. మంగళవారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్‌తో రోడ్డు విస్తరణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూగ వరకు రహదారి విస్తరణ పనుల్లో వేంగం పెంచాలని అదేశించారు. చేవెళ్ల మండల కేంద్రంలో మీదుగా వెళ్తున్న రహదారి పనులను నిర్లక్ష్యం చేయకండా పనుల త్వరంగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేసనల్ హైవే అఫ్ ఇండియా జనరల్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, చేవెళ్ల రెవెన్యూ సిబ్బంది, ఇంజనీరింగ్ అదికారులు పాల్గోన్నారు.

# ఎండలు ముదరుతున్నాయి... ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### - జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

**చేవెళ్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

జిల్లాలో రోజు రోజుకు ఎండలు ముదురుతున్నవని, ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు సూచించారు.ప్రస్తుతం ఉష్ణోగ్రతలు చాలా తీవ్రంగా ఉన్నందున ఎండలో పనిచేసే వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు వాహనాలు నడిపే వారు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే వడదేబ్బ ప్రమాదం నుండి కాపాడుకోవచ్చాన్నారు.ఎండలో తిరిగే వారుపనిచేసే వారు తలకు రక్షణగా గోగుగు, తలకు టోపి, రూమాలు దరించాలన్నారు. నీరును ఎక్కువగా తాగాలని, నీడలో పనిచేయాలని సూచించారు. శుభ్రమైన తాజా ఆహరాన్ని తీసుకోవాలన్నారు. ఎండలో మద్యం సేవించరాదన్నారు.వడదేబ్బ లక్షణాలనుకనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. శరీర ఉష్ణోగ్ర జ్వరం పెరగడం, తలనోప్పి, నాలుక పోడి ఖావడం, మూత్రం గాధంగా పసుపురంగులో రావడం, ఉపిరి ఆడకపోవడం పాక్షికంగా పూర్తిగా ఆపస్మారక స్థితికి రావడం వంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలన్నారు.వడదేబ్బకు గురైన వారికి వెంటనే ఆరోగ్య సంక్షణ చర్యలు తీసుకోవాలని, నీడలో తీరుగాలని, బట్టలను వదులుగా వెసుకోవాలని, తగినంత, ఓఆర్ఎస్, చెక్కర కలిపిన నీటిని తాగాలన్నారు.మెల్ల మెల్లగా ద్రవం తాగించి, కిటికిలు తెరిచి గాలి వచ్చేవిధంగా చూడాలన్నారు.శరీర ఉష్ణోగ్రత ఆదుపులోకి వచ్చే దాకా తుడవాలని, ఆపస్మాకర స్దితికి చేరితే ఏలాంటి ద్రావాలు ఇవ్వకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రంకు తీసుకుపోవాలన్నారు.ఓఆర్ఎస్ పాకేట్స్, దగ్గరలోని ఎఎస్‌హెచ్ఎ, ఎన్ఎన్ఎం, ఎడబ్ల్యు సెంటర్,గ్రామ పంచాయతీలో తీసుకోవాలన్నారు. ఎండల నుండి తలను జాగ్రత్తలతో కాపాడుకుని వడడెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# స్థానిక పోలీసులపై మాకు నమ్మకం లేదు

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి శంకర్**
**-కరుణాకర్‌రెడ్డి కేసులో అన్నీ అనుమానాలే**
**-పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం కల్పించాలని వేడుకోలు**

**కొత్తూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ కరుణాకర్‌రెడ్డి కిడ్నాప్ హత్య కేసును విచారణలో స్థానిక అధికారులను విచారణ నుంచి తప్పించి ఇతర ప్రాంత పోలీస్ అధికారిని విచారణ అధికారిగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. వీర్లపల్లి శంకర్ మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఆయనతో పాటు సీపీఐ నేత పానుగంటి పర్వతాలు కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, వీరమోని దేవేందర్‌ముదిరాజ్ తదితరులు స్థానిక సీఐ మధుసూదన్‌రెడ్డి అరెస్టు విషయమై మాట్లాడారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ.... పోలీసుల నిర్లక్ష్యం వల్లే కరుణాకర్‌రెడ్డి హత్య జరిగిందన్నారు. సకాలంలో స్పందించి ఉంటే కరుణాకర్‌రెడ్డికి ఈ గతి పట్టేది కాదన్నారు. సాయంత్రం కిడ్నాప్ అయితే అతన్ని హైదరాబాద్ వైపు తీసుకెళ్తే నగర నడిరోడ్డులో మర్డర్ జరిగితే పోలీసులు ఎందుకు నాకాబంధి నిర్వహించలేదన్నారు. మొదటి నుంచి ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి పట్ల అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తున్నాడని గతంలో ఎంపీపీపైఫిర్యాదులు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అధికార



పోలీస్‌స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

పార్టీకి చెందిన వ్యక్తి కాబట్టి అతని పోలీసులు ఇతర ప్రజాప్రతినిధులు ఏమి చేయలేకపోయరన్నారు. ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఇలాంటి వ్యక్తులను రాజకీయాల్లో కొంతమంది ప్రోత్సహించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. కరుణాకర్‌రెడ్డి హత్యతో పోలీసుశాఖకు ప్రతిష్ట రాకుండా నిష్పక్షపాతమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గద్దని సూచించారు. చట్ట వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండా లంటే అధికార మదంతో విర్రవీగుతున్న నేరస్తులను వెంటనే అరెస్టు చేసి పోలీస్ శాఖపై నమ్మకం కలిగించాలన్నారు. ఉన్నతాధికారులకు తాను మాట్లాడినట్టు చెప్పారు. ఈకేసులో తమకు ఎన్నో అనుమా నాలు ఉన్నాయన్నారు. ఈహత్య కేసులో లోతుగా విచారించి ఇందు లో సంబంధం ఉన్న అందరిని కఠినంగా శిక్షించాలన్నారు. న్యాయం కోసం అఖిలపక్షాలు బాధితులకు అండగా నిలబడాలని పిలుపుని చ్చారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ,సీపీఐ నాయకులు పెద్ద ఎత్తు న్న హాజరయ్యారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ముందు మీడియాతో మా ట్లాడి నిరసన తెలిపారు.

## అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**

అధికారులు బాధ్యతగా, పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మన ఊరు-మనబడి, గొర్రెల పంపిణీ, మిషన్ భగీరథ, విద్యుత్తు సమస్యలు, ఉపాధి హామీ పనులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీ డీవోలు, ఏపీవోలు, వివిధ విభాగాల డిఇ, ఏఇ లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటికే పురోగతిలో ఉన్న, మొదలు పెట్టాల్సిన పనులన్నీ వర్షాకాలంలోపే పూర్తి అయ్యేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మన ఊరు-మన బడి కింద రూ.30 లక్షల వ్యయం కంటే తక్కువ ఉన్న పనులన్నిటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని, అదేవిధంగా రూ.30 లక్షల పైబడి ఉన్న పనులన్నీటిని జూన్ మాసంతంలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కలెక్టర్ ఆదేశించారు. పనులన్నింటినీ ఎంపీడీవోలు, సంబంధిత ఏఈలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప ులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ ప్రమాదాల వల్ల ప్రజలకు, పశువులకు ఎలాంటి ప్రాణహాన్ని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్తుకు గురై ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయినట్లయితే సంబంధిత అధికారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో కంచలేని ట్రాన్స్ఫార్మర్లు, వంగిన, తుప్పు పట్టిన స్తంభాలు, వ్రేలాడే తీగలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని, మే 31 వరకు అన్నింటిని సరి చేసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారుల వాటాను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి నిర్దేశించిన నీటిని అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నల్లాలకు తప్పనిసరిగా ఫ్లో కంట్రోల్ వాల్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఫ్లో కంట్రోల్ వాల్స్ తొలగించిన వాటిని గుర్తించి వచ్చే వారంలోగా సరి చేయాలని అధికారులకు సూచించారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీటిని అందించేలా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, వైకుంఠధామాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల పనులను ఎంపీఓలు, ఏపీవోలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో చేపట్టవలసిన పది రకాల పనులన్నీ పంచాయతీ కార్యదర్శి పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేపట్టేందుకు కూలీల సంఖ్య ు పెంచాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ ట్రైనింగ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డీఈవో రేణుకాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఇఇ లాల్ సింగ్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఇ జయరాజు, డిప్యూటీ డీఆర్‌డీఓ స్టాలిన్ ఎలా, డీఎల్పీఓ అనిత పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

## కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### -మల్‌రెడ్డి రంగారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని మల్కీజ్‌గూడ గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలైన వారికి సంక్షేమ పథకాలు అందాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, ఫించన్లు ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. భవిష్యత్ తరాల వారి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వ సంస్థలను స్థాపిస్తే నేడు మోదీ ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో సంపన్నులకు దోచిపెట్టి నిత్యావసర ధరలు పెంచి నిరుపేదల నడ్డి విరిచారని ఎద్దేవా చేశారు. మండలంలో ఫార్మాసిటీ మైనింగ్ మాఫియా లాంటి కంపెనీలను ఇక్కడకు రాకుండా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్‌గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి. సర్పంచ్ చిర్రా యాదమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహా, గౌరారం వెంకట్‌రెడ్డి, గురునాధ్‌రెడ్డి, మంకాల దాసు, వరికుప్పల సుధాకర్, జంగారెడ్డి, మోటే శ్రీశైలం, రెడ్డమోని వెంకటేష్‌యాదవ్‌ఖ, చీర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వమత ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: జడ్పీచైర్మన్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 45 మంది ముస్లీం మహిళలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి లబ్దిదారులకు రంజాన్ తోఫాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుభీమా, వృద్దులు, వితంతవులు, వికలాంగులు, చేనేత, గీత కార్మికులకు ఆసరా పింఛన్లు, సర్వమతాల పండుగల సందర్భంగా దసరాకు బతుకమ్మ చీరెలు, క్రిస్మస్ కానుకలు, రంజాన్ పండుగకు తోఫాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆడబిడ్డ పెళ్లి చేసిన పేదకుటుంబానికి షాదీముభారక్, కళ్యాణలక్ష్మి పథకాల ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి అవసరమైన నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో ముందుకు వెళ్తూ పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. మర్రిపల్లిగూడలో దాదాపు రూ.20 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా అవసరమైన చోట్ల సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు ఇస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ఆహర్నిషలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుగూరి మంగమ్మ సాయిలు, ఉపసర్పంచ్ మాయ నరేశ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డుసభ్యులు సాయికుమార్, ఆనంద్, మంజుల, నాయకులు మద్ది రవిగౌడ్, జంగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మర్రిపల్లిగూడలో ముస్లీం మహిళలకు రంజాన్ కానుకలు అందజేస్తున్న మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

### జడ్పిఫ్లోర్ లీడర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ దండు ఇస్తారి



జట్పీటిసిని సన్మానిస్తున్న సర్పంచ్ దండు ఇస్తారి

**శంషాబాద్ ఏప్రిల్18,ప్రభాతవార్త :** సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఆరు లక్షల నలభై వేల రూపాయలు మంజూరు చేయించిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ శంషాబాద్ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజును కలిసిన సుల్తాన్‌పల్లి సర్పంచ్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి కృతజ్ఞతలు తెలిపారు.సుల్తాన్‌పల్లి గ్రామంలో ఉన్న సమస్యలను అంచలంచెలుగా పరిష్కరించి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడం జరిగిందని అయినప్పటికి మరికొన్ని ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు నిర్మాణం మంచి నీటి పైపులైన్ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని ఇస్తారి తెలిపారు.అడిగిన వెంటనే ఆరు లక్షల నలభై వేల రూపాయలు మంజూరు చేయించిన తన్విరాజుకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోతుగంటి చంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు పాండురంగా రెడ్డి,మల్లికార్జున్ యాదవ్,మాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులకు రంజాన్ తోఫా అందజేత



మున్సిపల్ సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఏప్రిల్18,ప్రభాతవార్త :**
రంజాన్ పండుగ సందర్భంగా శంషాబాద్ నాలుగవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్ ఆయన కుమారుడు నాల్గవ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నూతన దస్తులను అందజేశారు.మున్సిపల్ 25 వార్డులలో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న దాదాపు 150మంది కార్మికులకు చీరలు ప్యాంట్ షర్ట్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జహంగీర్ ఖాన్ మాట్లాడుతూ...రంజాన్ పండు సందర్భంగా కార్మికులందరికి దుస్తులు అందజేయడం జరిగిందని మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచి అందరి ఆరోగ్యాలను పరిరక్షించే వీరికి సహాయం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు.తన సోదరి సోదరీమణులతో సమానమైన వీరందరికి పండుగ రోజు సంతోషంగా గడిపేందుకు తన కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించడం వల్లనే మనమందరం ఆరోగ్యంగా ఉండగలుతున్నామని జహంగీర్ ఖాన్ పేర్కొన్నారు.రంజాన్‌తో పాటు దసరా దీపావళి వినాయక చవితి ఉత్సవాల్లో కూడా తాము పాల్గొని హిందూ సోదరులకు తమకు చేతనైన సేవ లు చేయడం జరుగుతుందని శంషాబాద్ ప్రాంతం మతసామరస్యానికి పెట్టింది. పేరుగా కొనసాగుతున్నదని తెలిపారు.ఈ విధానాన్ని ఇకపై కూడా ఇలాగే కొనసాగించడానికి అందరూ సహకరించాలని జహంగీర్ ఖాన్ కోరారు.

### బాధిత కుటుంబానికి చేయూత

**ఆమనగల్లు, ఏప్రిల్18, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన పల్లె వెంకయ్య మంగళవారం కన్నుమూసాడు. పట్టణానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులు గౌరవ అధ్యక్షులు చుక్క అల్లాజీగౌడ్, అధ్యక్షులు పాల రవి, చుక్క నిరంజన్‌గౌడ్‌లతోపాటు ఇతరులు వెంకయ్య పార్థీవదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తక్షణ సాయం క్రింద రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పల్లెనారాయణ, దూసకంటి యాదయ్య, ముకురాల నాగయ్య, గోద సతీష్, అరుకలి వెంకయ్య, లక్ష్మీపతి, మల్లేశ్, హరినాథ్, శ్రీను, గుండ్రాతి కుమార్‌గౌడ్, గజ్జె బాలకృష్ణ, సురేష్‌గౌడ్, ఉమాపతిగౌడ్, పల్లె వెంకటేశ్, నరసింహ్మా, పల్లె జంగయ్య, పల్లె అల్లాజీ ఉన్నారు.

### న్యాయవాదులకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తేవాలి

-దాడిని ఖండిస్తూ నేడు బార్‌కౌన్సిల్ విధుల బహిష్కరణ

**మొయినాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** న్యాయవాదులకు రోజురోజు రక్షణ కరువైందని మండలంలోని అమ్డాపూర్ గ్రామానికి జాల్లా న్యాయవాది, లైబ్రేరియన్ సెక్రెటరి కారుకోండ కిరణ్ ఆరోపించారు, మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్ర నగర్ కోర్టు ప్రాంగణములో అందరు న్యాయవాదులు చూస్తుండగా సినియర్ న్యాయవాది మాజీ అధ్యక్షుడు ఎ.రవికాంత్ రెడ్డి పై నిందితుడు కేసు విషయంలో కోరుస్ట ఆవరణలో అందరు చూస్తుండగానే భౌతికంగా దాడి చేయడం జరిగింది, ఇట్టి విషయం పై స్పందించిన బార్‌కౌన్సిల్ తీవ్రంగా ఖండిస్తు బుదవారం 19వ తేదిన కోర్టు విధులను బహిష్కరించింది, ఈ సందర్బంగా న్యాయవాది కిరణ్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు, ఇటువంటి దాడులను ఖండించి నిందితులపై చట్టరీత్య చర్యలు తీసుకోగలరని సినియర్ న్యావాదులు వివిధ బార్ లసోసియేషన్ అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, ఈ సంఘటనను మాజీ అధ్యక్షులు గూడెపు రాజేందర్, పి రాజుబాబు, పాండురంగారెడ్డి, మాజి ప్రధాన కార్యదర్శి డి ప్రవీణ్ కుమార్, మున్సిపాల్ స్టాండింగ్ కౌన్సిల్ శంషాబ్ సిద్ధేశ్వర్ గౌడ్ తధితరులు పాల్గోన్నారు.

### ధ్యానంతో వ్యాధుల నివారణ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ధ్యాన ప్రచార కార్యదర్శి

**షాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
ప్రతినిత్యం ధ్యానం చేయడం ద్వారా గుండె జబ్బులు, బిపి, షుగర్ లాంటి వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటి ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి తెలిపారు. ప్రస్తుతం శరీరంలో ఉన్న ఎలాంటి జబ్బులను అయినా ధ్యానం ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. మంగళవారం మండలంలోని లక్ష్మారావు గూడ, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ గ్రామాల్లో ధ్యానం పై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యలతో ఒత్తిడికి గురయ్యే వారికి ధ్యానం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక జీవితం అలవడి మానసిక ప్రశాంతతను ఇస్తుందన్నారు. దినచర్యలో ధ్యానం చేయడం అలవర్చుకోవాలని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, గుండం శైలజ, వెం కటలక్ష్మి,సుభద్ర, స్వప్న, కృష్ణమద్దిలేటి, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్ ఉన్నారు.

### ప్రమాదవశాత్తు గుంతలోకి దూసుకెళ్ళిన లారీ

**కొడంగల్,ఏప్రిల్ 18ప్రభాతవార్త:** లారీ డ్రైవర్ నిద్రమత్తులకి జారుకోవడంతో ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఓ లారీ గుంతలోకి దూసుకెళ్ళిన సంఘటన మంగళవారం ఉదయం మున్సిపల్ పరిధిలోని బాపల్లి రోడ్డు మలుపు సమీపంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు..ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం నుంచి తాండూర్ సమీపంలోని కోరమండల్ కింగ్ సిమెంట్ కర్మాగారినికి వెళు_న్న సిమెంట్ తయారీలో వాడే క్లిం కర్ లోడ్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో రోడ్డు పక్కన గుంతలోకి దూ సుకొని వెళ్ళింది.ప్రమాదంలో ఎవరికి ఏలాంటి ప్రాణనష్టం జరుగలేదు. లారీ కింద పడిన అనంతరం డ్రైవర్ లారీ క్యాబిన్ అద్దాలు పగులగొట్టి బయటకు వచ్చాడే.డ్రైవర్‌కు స్వల్పగాయాలతో బయటపడ్డాడు.లారీలో సుమారు రూ.6లక్షలకు పైగా విలువ గల క్లింకర్ ఉందని లారీ డ్రైవర్ వివరించాడు.

## కక్షలు, ప్రతీకారాలు సమస్యకు పరిష్కారాలు కావొద్దు

**కొత్తూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
కక్షలు, ప్రతీకారాలు, నేరాలు సమస్యలకు పరిష్కారం కాకూడదని, సమస్యలు ఉంటే పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని అనవసరంగా జీవితాలు పాడుచేసుకోవద్దని నేటి యువతకు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో హత్యకు గురైన కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి మృతదేహాన్ని చూసి దిగ్భాంతికి గురైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతీకారం సమస్యకు పరిష్కారం కాదని ఆలోచన మార్గం ద్వారా వీటిని వీడనాడాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి సంఘీభావంతో జీవించాలన్నారు. ఇలాంటి నేరాలు సమాజంలో అమోదించదన్నారు. తప్పు ఎవరు చేసిన అది తప్పే అవుతుందని తెలిపారు. బంగారు భవిష్యత్తును కాల రాసుకునే విధంగా యువత ప్రవర్ధించకూడదన్నారు. కరుణాకర్‌రెడ్డి హత్య ఎంతో బాధాకరమన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న కరుణాకర్ ఇలా హత్యకు గురికావడం తనను కలిచివేసిందన్నారు. ఆగ్రహావేశాలకు గురికాకుండా చిన్న సమస్యను పెద్దదిగా చేసుకోకుండా ప్రతి ఒక్కరు రాజీమార్గాన్ని అవలంభించాలన్నారు. సమాజంలో మంచి పద్దతులు, నడవడిక ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు. కరుణాకర్‌రెడ్డి కుటుంబానికి ప్రభుత్వ అండ ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్మెన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, పెంటనోళ్ల యాదగిరి, రాఘవేందర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



కరుణాకర్‌రెడ్డి మృతదేహాన్ని చూస్తున్న ఎమ్మెల్యే

## ఆమనగల్లులో ప్రజాసంఘాల నిరసన



కమిషనర్‌కు ఫిర్యాదు చేసి నిరసనతో ఫ్లేకార్డులు ప్రదర్శిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**ఆమనగల్లు, ఏప్రిల్18, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించింది. పట్టణంలోని శాంతినగర్ కాలనీలో బోడిగెల జంగమ్మ నూతన ఇంటి నిర్మాణం చేపట్టగా సమీపంలోని అగ్రకుల వర్గానికి చెందిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టి నిరసన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మానవ హక్కుల అసోషియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, వాయిస్ ఆఫ్ పీపుల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్‌కుమార్, దళిత బహుజన ప్రజాసంఘాలు నిరసనలో పాల్గొన్నాయి. పట్టణంలోని డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, రాజీవ్ చౌరస్తాలో నోటికి నల్లబ్యాడ్జులు ధరించి మౌన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా మహేందర్, రాజేందర్‌లు మాట్లాడుతూ దళిత కుటుంబాన్ని ఇంటి నిర్మాణం చేపట్టకుండా ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. ఇది ముమ్మాటికి మానవహక్కులను ఉల్లంఘించడమేనని, దళిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా ఉంటూ ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా నిరసనకారులు మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్‌కు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు విఠాయిపల్లి రమేష్, దేరంగుల వెంకటేష్, జంతుక కిరణ్, ఉప్పుల నరసింహ్మా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, జంతుక రాజు, ఎనుమల రమేశ్, జంతుక అల్లాజీ, లండం యాదయ్య, శంకర్‌నాయక్, నీరటి రాజు, కామల్ల ప్రకాష్, బయ్య దేవేందర్, అఫ్రోజ్, వెంకటయ్య, కొప్పు విజేందర్, పరమేశ్, శంకర్, గుడమల్ల రాములు తదితరులు ఉన్నారు.

## విఓఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు



సమ్మె నోటీసు అందజేస్తున్న విఓఎలు



తలకొండపల్లిలో సమ్మె నోటీసు అందజేస్తున్న విఓఎలు

**కడ్తాల్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**
విఓఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల విఓఎలు స్థానిక ఎపిఎంకు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు గుమ్మడి కురుమయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8ఏళ్ల గడుస్తున్న విఓఎల సమస్యలు పరిష్కరించలేదని కడ్తాల్ మండలంలో దాదాపు 29 మంది విఓఎలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలో మహిళల అభ్యున్నతికి ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి దాదాపు 19 సంవత్సరాల నుండి చాలీ చాలని జీతాలతో పని చేస్తున్నారని, కొత్త కొత్తసర్వేలు అంటూ ఆన్‌లైన్ పని అంటూ పనిభారం పెంచుతూ వారికి పనికి తగ్గవేతనం చెల్లించడం లేదని ఆరోపించారు. విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, విఓఎలకు సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, అర్హులైన విఓఎలను సిపీలుగా ప్రమోషన్లు కల్పించాలని, ఆన్‌లైన్ పనులు చేయించరాదని, ఎస్‌హెచ్ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, ఇలాంటి ప్రధానమైన డిమాండ్లతో సమ్మెలోకి వెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విఓఎ కడ్తాల్ మండల అధ్యక్షులు బి.జానకి రాములు, మండల కార్యదర్శి వనిత, మండల కోశాధికారి జంగయ్య, విఓఎల మండల కమిటి సభ్యులు లక్ష్మి, కవిత, అనసూయ, సుధారాణి, శోభ, సునిత, అరుణ,కృష్ణవేణి, విజయ, సుమన్, శ్రీలత, సుధారాణి, వనిత తానేష్, ఇదమయ్య, శత్రు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో ....**
తలకొండపల్లి ఏప్రిల్18,ప్రభాతవార్త : ఐకెపి విఓఎల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని పలువురు విఓఎలు డిమాండ్ చేశారు.బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐకెపి విఓఎల న్యాపరమైన సమస్యల పరిష్కారం కొరకు ఎంఎంఎస్ ఆఫీసు మరియు ఎంపిడివో కార్యాలయ,తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో సమ్మె నోటిస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో విఓఎల అధ్యక్షుడు కె.బాల కిష్టయ్య,అరుణ,కల్పన,శశికల,నర్సింహ,కృష్ణారెడ్డి,నర్సింహ,యాదమ్మ,మానస, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలి

-మాజీ ఎంపిటిసి తావునాయక్



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**యాచారం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**
గత నెల 16వ తేదీన భారీ వడగండ్ల వానతో మండల పరిధిలోని మంథన్‌గౌరెల్లి గ్రామంలో సుమారు 460 రేకుల ఇళ్లు, పశువుల షెడ్లు ధ్వంసమై నష్టపోయిన భాదితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి తావునాయక్, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు చందునాయక్‌లు మాట్లాడుతూ గ్రామంలో కురిసిన వడగండ్ల వానతో పలు ఇళ్లు, పశువుల షెడ్లు ధ్వంసం అయ్యాయన్నారు. దీంతో ఇళ్లల్లోని టివిలు, ఫ్యాన్లు, బియ్యం, సరుకులు, ఇతర సామాగ్రి ధ్వంసమై ప్రజలు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే, ఆర్డీవో, యాచారం తహసీల్దార్ గ్రామంలో పర్యటించి దెబ్బతిన్న ఇళ్లు, పశువుల షెడ్లను పరిశీలించి నష్టపోయిన భాదితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. నేటి వరకు కూడా ప్రభుత్వం ను ఒడి ఎలాంటి సహాయం అందలేదన్నారు. వర్షం కురిస్తే ఎక్కడ ఉండాలో, ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో చిన్నపిల్లలు ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని, ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన భాదితులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో భాదితులు, ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు కర్నాటి పెద్దయ్యగౌడ్, రవి, పంతు, గంస్య, కృష్ణ, లక్ష్మయ్య, భాస్కర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల అండదండలతో ముందుకు సాగుతున్న ఆర్ఎస్‌పి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 18,(ప్రభాతవార్త):** తెలంగాణ ప్రజల అండదండలతో బీఎస్‌పి అధినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముందుకు సాగుతున్నారని ఆ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు అనంతయ్య అన్నారు. బీసి రిజ్వేషన్ సాధన కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నంద్యాతాండ, సూర్య పాల్యాతాండాలలో పర్యటించారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేస్తు బీఎస్‌పి ఆద్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమూన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసిలకు 50శాతం రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆర్ఎస్‌పి కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయన ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంతకాల సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, యాదయ్య, బీములు,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న బీఎస్‌పి నాయకులు

### ఆకస్మిక గుండెపోట్లపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్

**కొత్తూర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
ఒత్తిడితో కూడిన జీవన విధానం, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా ఆకస్మిక గుండెపోట్లు పెరిగాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఉజ్వల భవిష్యత్ కలిగిన యువత ఉన్నట్టుండి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తెలిపారు. మంగళవారం కొత్తూర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్యాలయంలో లైఫ్ సేవింగ్ టెక్నిక్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వివిధ రంగాల్లో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి లైఫ్ సేవింగ్ టెక్నిక్స్‌పై శిక్షణ ఇవ్వాలని వైద్యాశాఖ అధికారులను కోరారు. మనిషి జన్మ విలువైనదని,అంతే విలువగా సమాజంలో ఉన్నతంగా బతకాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యమన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్స్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య తదితరులు ఉన్నారు.

### వార్డులో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా : చైర్మన్ కొండల్ రెడ్డి



పోచారం మున్సిపల్ యంనంపేట్ రెండవ వార్డు సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో చైర్మన్ కొండల్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మితో కలిసి మంగళవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా దోమల బెడద అధికంగా ఉన్నట్లు వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తెచ్చారు. పారిశుద్ధ్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ పేర్కొన్నారు. వార్డులో చేపట్టాల్సిన ఆర్థికపరమైన అభివృద్ధి పనులను దశలవారిగా చేపడుతామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాయక స్వామి ఆలయ బ్రహోత్సవాల కరపత్రికను ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్‌కు అందజేశారు. స్థానిక కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన వార్డు సమావేశంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్, నాయకులు నర్రి కాశయ్య, బుచ్చిరెడ్డి, రావల్‌కోల్ పద్మారావు, పోలగోని రాజేశ్ గౌడ్, మీసాల రాజేశ్, సగ్గు రవి, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడే చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం

-ఏర్పాట్లు పూర్తి చేసిన చేవెళ్ల పోలీసులు



ప్రారంబోత్సవానికి సిద్ధంగా చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన భవనం

**చేవెళ్ల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**
ఈ నెల 19వ తేదిన చేవెళ్ళ పోలీస్ నూతన భవనం ప్రారంభించేందుకు చేవెళ్ల పోలీసులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుదవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర హోంశాఖ మంత్రి మైమూద్ ఆలీ, విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలె యాదయ్యలు ప్రారంత్సవ కార్యక్రమానికి రానున్నారు.చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన భవనం పచ్చదనంతో కళ కళలాడుతుంది. పరిసర ప్రాంతాలల్లో పచ్చిని చెట్లను నాటడంతో పోలీస్ స్టేషన్ మొత్తం పచ్చదనంతో దర్శనమిస్తుంది. పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంబోత్సవానికి చేవెళ్ల ఎసిపి ప్రభాకర్, సిఐ వెంకటేవ్వర్లు, ఎస్‌ఐలు ఖయ్యూం,ప్రదీప్‌కుమార్‌లు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు.

### రెండవ విడత గొర్రెల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ స్రవంతి

**షాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
అరు్హలైన లబ్దిదారులకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపడుతామని షాబాద్ పశువైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి తెలిపారు. మంగళవారం షాబాద్‌లో పశువైద్యశాలలో లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2017 సంవత్సరంలో గ్రామసభలో ఎంపిక చేయబడిన వారికి ఈనెల 29న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కావున లబ్దిదారులు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

### బీరప్ప స్టేజీ నాటానికి విరాళం

**తలకొండపల్లి ఏప్రిల్18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులైన ఏమి రెడ్డి మాధవరెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి చుక్కాపూర్ గ్రామంలో జరిగే బిరప్ప స్టేజీ నాటకానికి అంతరించిపోతున్న కలను ప్రోత్సహిస్తూ తనవంతు ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగుల శేఖర్,మద్దూరి దశరథ,కడారి యాదయ్య, బైకాని రామస్వామి,వరికుప్పల దశరథ,శివుడు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



యువకులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న ఉప సర్పంచ్ పద్మ అనిల్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్18,ప్రభాతవార్త :** యువత రంగంలో రాణించాలని ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రారంభం కాబోతున్న టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా క్రీడాకారుల కోరిక మేరకు క్రికెట్ కిట్టును ఉప సర్పంచ్ ,బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....యువత గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాలల్లో రాణించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో సందీప్,నవీన్,గోపి,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యాదర్శిగా కనకమామిడి సర్పంచ్

-పట్లోళ్ళ జనార్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మండల సర్పంచ్‌లు

**మొయినాబాద్, ఏప్రీల్ 18, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మండలంలోని కనకమామిడి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ జనార్దన్ రెడ్డి ని ఏకగ్రీవంగా నియమించారు, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యాదర్శిగా ఎన్నికకావడంతో మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌ల సంఘం నాయకులు జనార్దన్ రెడ్డికి ఘనంగా సన్మానించారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కమిటిలో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు నాయకులుగా ఎన్నికకావడం మండలానికి ఎంతో గర్వకారణంగా ఉందన్నారు, మండలంలోని సర్పంచ్‌లు ప్రజా ఉపయోగ కార్యాక్రమాల్లో చురుకుగా పాల్గోనడం, గ్రామాల్లోని ప్రతి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటిని అరికట్టడం లాంటి చురుకైన పనులతో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘంలో మండలానికి చెందిన సర్పంచ్‌లకు చోటు దక్కుతుందన్నారు, కనకమామిడి సర్పంచ్ జనార్దన్ రెడ్డి కార్యాదర్శిగా ఎన్నికకావడం ఎంతో సంతోషంగా ఉందని, జనార్దన్ గ్రామాభివృద్ధి కోసం చేసిన సేవలు, గ్రామాభివృద్దికి నిత్యం శ్రమిస్తు ప్రజల్లో ఉంటు ఆయన సర్పంచ్‌గా తన కర్తవ్యన్ని నిర్వహిండం, గ్రామంలో ఏవరికి ఏ సమస్య వచ్చినా తనవంతు బాధ్యతగా ముందుకు రావడం ఇలాంటి ఎన్నో, ప్రజాల్లో మంచి పేరు, సమాజహితం కోసం తను నిరంతరం కృషిచేస్తుంటారన్నారు, తనకు దగ్గట్టుగా మంచి బాధ్యతను రాష్ట్ర స్ధాయిలో ఇవ్వడం జనార్దన్ అర్హుడన్నారు, అనంతరం వారు ఘనంగా రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి జనార్దన్‌ను సన్మానించారు, ఈ సందర్బంగా సర్పంచ్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి, ఇంత పెద్ద ఎత్తన బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర కార్యవర్గానికి మరియు నన్ను ఇంత గోప్ప స్ధాయికి తీసుకెళ్లాడానికి సహకరించి ఇంత పెద్ద గుర్తింపు నిచ్చిన నా పుట్టిన ఊరు కనకమామిడి గ్రామ ప్రజలకు నా గ్రామానికి ప్రత్యేకంగా దన్యవాధాలు తెలిపారు, నిత్యం ప్రజల్లో ఉంటు, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తానని అన్నారు, ప్రజలే నా కుటుంబంగా పనిచేస్తానని ప్రజల కోసం ఓ సేవకుడిగా ఉంటానని అన్నారు, ఈ కార్యాక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తధితరులు పాల్గోన్నారు.



## నేడు నందిగామలో పోలీస్‌స్టేషన్ ప్రారంభం

### -హాజరుకానున్న మంత్రులు,రాజకీయ ప్రముఖులు




నందిగామలో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్న దృశ్యం

**నందిగామ ఏప్రిల్18,ప్రభాతవార్త :**
నందిగామ మండల కేంద్రంలో నాట్కో సహకారంతో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు,అధికారులు,రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య తెలిపారు.బుధవారం మధ్యాహ్నం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ,విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి ,జడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్సీలు నారాయణ రెడ్డి,వాణిదేవి,దామోదర్ రెడ్డి,ఎవిఎన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్,రాష్ట్ర డిజిపి అంజని కు మార్, సైబరాబాద్ సిపి ఎం.స్టీఫెన్ రవింద్ర పలువురు రాజకీయ ప్రముఖులు,నాట్కో పరిశ్రమ ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

### -సుష్మమహేందర్ రెడ్డి



కంట వెలుగును ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

**శంషాబాద్ ఏప్రిల్18,ప్రభాతవార్త:**
కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు కౌన్సిలర్ అజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపటిన కంటి వెలుగు పథకం ద్వారా పేద ప్రజలు లబ్ధిపొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనేక కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సమస్యలను దూరం చేయడం కోసం ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రభుత్వం వాడవాడలో ఉచిత కంటి వైద్యశిబిరాలను ఏర్పాట్లు చేసిందని సుష్మమహేదర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అజయ్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిఎంఆర్ ఫౌండేషన్ అండ

### -బిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల ఎప్రిల్ 18 ప్రభాతవార్త;** బాదిత కుటుంబాలకు బిఎమ్మార్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చైర్మన్ డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల చైర్మన్ మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో గూళ్ల అంజిలమ్మ మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామంలో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన పెంటయ్య మరణించడంతో ఆ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కుల్కచర్ల మండల ప రిదిలోని అంతారం గ్రామంలో మాజి సర్పంచ్ నారాయణ సతీమణి మరణించడంతో 5వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ పరిదిలో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా బిఎమ్మార్ ఫౌండేషన్ పనిచేస్తుందని నిరుపేదలకు తోచిన సహాయం అందించిందేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇప్పపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్,మత్స్య సహకార సంఘం సబ్యులు,సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి,రాంపూర్ సర్పంచ్ గోపాల్,రఘు,మాజి ఎంపిటిసి నందు,శంకర్,తిరుపతి మొగులయ్య, బుడ్డన్న,కిష్టయ్య ,వెంకటయ్య,రాములు,బాలకృష్ణ,ఎంకప్ప,ఆశన్న,యువ నాయకులు భరత్‌రెడ్డి,నవీన్,బల్ల శ్రీను,అంతారం మాజి సర్పంచులు మొగులయ్య,నారాయణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లిలో పల్లెబాట కార్యక్రమం



**పరిగి ఏప్రిల్18,ప్రభాతవార్త :**బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పరిగి మండలం పోల్కంపల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గ్రామంలో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గ్రామంలో ప్రతి ఒక్క సమస్య గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.గ్రామంలో 79.16 కోట్ల వరకు పూర్తి చేయడం జరిగిందని ఇంకేమైనా సమస్యలు ఉంటే కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపిపి అరవింద్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు భరోసానిచ్చే పార్టీ బిఆర్ఎస్

### -ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్ ఏప్రిల్18,ప్రభాతవార్త :** కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి,భరోసానిచ్చే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.మంగళవారం ధారూర్ మండలంలో నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎంకేపల్లి మహేందర్ ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కార్యకర్త ఇంటికెళ్లి అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...పార్టీకి సేవ చేసిన కార్యకర్త ఆకస్మికంగా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబానికి పార్టీ పరంగా భరోసానిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమాద బీమాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,రాజు గుప్తా,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

# దేశ ప్రజలు కెసిఆర్ వైపు చూస్తున్నారు

### -కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్
### -లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**మాడ్గుల,ఏప్రిల్18,ప్రభాతవార్త:-**
భారతదేశంలోని ప్రజలు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు పరిపాలన వైపు చూస్తున్నారని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు.మాడ్గుల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మందికి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని అని రాష్ట్రల ప్రజలు కెసిఆర్ ప్రధాన మంత్రిగా చూడాలనుకుంటున్నారు అని అన్నారు.కల్వకుర్తి శాసన సభ్యులుగా గెలచిన నాటి నుండి 13విడుతలు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చెసినట్లు ఆయన తెలిపారు.గత పాలనలో పెళ్లిలు చెయలేక గిరిజన తాండలలో ఆడబిడ్డలను అమ్ముకునేవారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వత బాల్యవివాహాలు లేకుండా పోయావన్నారు.బిజెపి నాయకులు దేశంలోని 18 రాష్ట్రలలో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ప్రవేశపెట్టి వారి నిజయితీ నిరుపించుకోవాలన్నరు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శంకర్‌నాయక్,సర్పంచ్‌లు జంగయ్య,హన్మనాయక్,రమేష్‌రెడ్డి,యాదిరెడ్డి,పార్వతమ్మ,ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి నాయకులు కృష్ణరెడ్డి,రాజవర్ధన్‌రెడ్డి,నిరంజన్,పోల్లె యాదయ్య, బ్రహం గౌడ్,కొరుకొరు తిర్పతయ్య,లాలయ్యగౌడ్,శివలిగం,జంగయ్య,తహశీల్దార్ దేవుజా నాయక్,డిప్యూటి తహశీల్దార్ రాజశేకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెలకు విఓఎల వినతి....**

మండలంలోని వివిధ గ్రామాలలో పని చేస్తున్న విఓఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్‌యాదవ్‌కు తమ డిమాండ్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు.మండలంలో 29మంది విఓఏలుగా విధులు నిర్వహిస్తున్నట్లు వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు సంఘం అధ్యక్షులు కట్ట ఈశ్వర్ అన్నారు.తమ నేటికి రెండవ రోజుకు చేరిందన్నారు.ఈకార్యక్రమంలో విఏఓలు చిక్కుడు వెంకటమ్మ,నరేందర్,పాపయ్య,సిర్స వాడ స్వప్న,నర్మథ, జంగయ్య, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే.**

మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి పంచాయితీ పరిధిలోని ఆసిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి,శ్రీనివాసరెడ్డి,గణేష్‌రెడ్డి,మాడ్గుల సర్పంచ్ జంగయ్య,ఎంపిటిసి సభ్యులు జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ...**

మాడ్గుల మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ఐదు మందికి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ చెక్కులను అందజేశారు.అందుగుల గ్రామానికి చెందిన శివానికి 30 వేలు,సురేష్‌కు 15వేలు,నర్సయపల్లికి చెందిన 28వేలు దొడ్లపహాడ్ చెందిన అలివేలుకు 21వేలు,కొల్కులపల్లి చెందన నారయ్యకు 16వేల చెక్కులను ఆయన అందజేశారు.

# పల్లె పల్లెకు పైలెట్

### - మైల్వార్‌కు అధిక ప్రాధాన్యత
### - 40ఏళ్లలో కానీ అభివృద్ధి నాలుగు ఏళ్లలో చేశా



**బషీరాబాద్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**
పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమాన్ని తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మంగళవారం నాడు శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయం నుండి ప్రారంభించారు.ముందుగా శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమానికి కొనసాగించారు.బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ తాండలో ముందగా పర్యటించి తాండ అభివృద్ధికోసం 50లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చూట్టారు.కంసాన్ పల్లి (బి) గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.కంసాన్ పల్లి గ్రామంలో సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులకు 50లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మాజీ వైస్ ఎంపిపి ఖలీద్ ఘనంగా స్వాగతం పలికారు.డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఒకటవ వార్డులో తిరిగి ప్రజ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు.మైల్వార్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పక ఉంటుందన్నారు.గ్రామంలో మైనారిటి స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి 10లక్షల నిధులు మంజూరు చేశామన్నారు.నూతన గ్రామపంచాయతీ నిర్మాణనికి 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిన సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఎక్మాయి, దామర్చెడ్, అల్లాపూర్,నంద్యానాయక్ తాండ,జమ్లానాయక్ తాండ, ఇందార్చెడ్, నావంద్గి,క్యాద్దిరా,గంగ్వార్,జీవన్గి గ్రామాలకు సైతం ఎస్‌డియఫ్ నిధుల నుండి ఒక్కొక్క గ్రామానికి 50లక్షలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాము నాయక్,సీనియర్ నాయకులు శ్రీశైల్ రెడ్డి,రాజు రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి,వైస్ ఎంపిపి అన్నపూర్ణ, మైల్వార్ సర్పంచ్ సీమా సుల్తానా,ఎక్మాయి సర్పంచ్ నారాయణ,దామర్చెడ్ సర్పంచ్ నర్సి రెడ్డి,అల్లాపూర్ సర్పంచ్ నిర్మాల,పిఏసిఎస్ డైరక్టర్ హన్మంత్ రెడ్డి, జి నర్సి రెడ్డి,మండల ఆయా శాఖల అధికారులు నాయకులు యువకులు పాల్గొన్నారు.

## యాలాల పిఏసిఎస్ ఇంచార్జీ సిఇఒపై రెగ్యులర్ సిఇఒ కుటుంబీకుల దాడీ

### -పోలీస్ స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు
### -సిఇఒ బీరప్పపై చర్యలు తీసుకోవాలని పాలకవర్గం డిసిఒకు ఫిర్యాదు



యాలాల మండల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం

**యాలాల ఏప్రిల్ 18,ప్రభాతవార్త :**
అవినీతి అక్రమాలకు కెరాఫ్ అడ్రస్ యాలాల ప్రాథమిక సహకార సంఘం.ఈ సంఘంలో పని చేస్తున్న సిబ్బంది లీలలు వర్ణనాతీతం..ఇక్కడ కష్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం మాయమైవుతోంది.తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు మాయమైన బంగారాన్ని సరిచేసేందుకు అందరూ కలిసి సరిచేసి ఉద్యోగాలు కాపాడుకుంటారు.బ్యాంకులోంచి బంగారం తీసుకెళ్లి ఏకంగా రూ.80 లక్షలు అప్పుతెచ్చుకున్న ఘనులు ఈ ఉద్యోగులు.ఈవ్యవహారం అప్పట్లో దుమారం రేగింది.పాలక వర్గం అంటే వీరికి లెక్కే లేదు.విధుల్లో ఇష్టారాజ్యం. సిబ్బంది మద్య పరస్పర సహకారం ఉండదు.సిబ్బంది ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటారు.అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి తోటి సిబ్బందిపై మూకుమ్మడి దాడి చేస్తారు.అందుకు సోమవారం సాయంత్రం జరిగిన సంఘటనే ప్రత్యేక్ష్య సాక్షంగా చెప్పుకోవచ్చు. వివరాలు ఇలా ఉన్నాయి...యాలాల పిఏసిఎస్ సిఇఒగా కె.భీరప్ప విధులు నిర్వర్తిస్తూ గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణాల రిత్యా సెలవుల్లో ఉన్నాడు. ఈ క్రమంలో ఇంచార్జీ సిఇఒగా సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వేణును ఇంచార్జీ సిఇఒగా నియమించారు.గత 35 ఏళ్లుగా సిఇఒగా ఉన్న తనను కాదని కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి సిఇఒ భాద్యతలు అప్పజెప్పడాన్ని రెగ్యూలర్ సిఇఒ భీరప్ప జీర్ణించుకోలేదు.సెలవుల్లో ఉండి కూడా రెగ్యూలర్ సిఇఒగా పనులు చక్కబెట్టాడు.డిసిఒ కార్యలయంలో ఈ నెల 14న సర్వీస్ బుక్కుల్లో సంతకాలు కూడా చేశాడు.అక్కడి అధికారులు తిరస్కరించి ఇంచార్జీ సిఇఒ సంతకాలు తీసుకున్నారు.ఇంచార్జీ భాద్యతలు తీసుకున్న వేణుకు సంఘానికి సంబంధించిన లావాదేవీలు అప్పజెప్పలేదు.కేవలం గోల్డ్‌లోన్,లాకర్ కీస్,రెండు బాండ్లు మాత్రమే అప్పజెప్పాడు.సంఘానికి సంబంధించిన ఫైనాన్షియల్ లావాదేవీలు అప్పజెప్పలేదు.ఇదే విషయమైచైర్మన్ సురేందర్‌రెడ్డి భీరప్పకు ఫోన్ కాల్‌చేయగా స్పందించలేదు.ఈ క్రమంలో ఇంచార్జీ సిఇఒను భీరప్ప ఇంటికి పంపించాడు.అక్కడ ఆయన అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగాడు.తన ఇంటికి రావడాన్ని జీర్ణించుకోలేని భీరప్ప వేణపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరుషపదజాలంతో దూషించాడు. ఎక్కడ ఉన్నడో తెలుసుకొని కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సాయంత్రం మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు.అకారణంగా తనపై దాడికి పాల్పడిన భీరప్ప, అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు వేణు తాండూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు.విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్, పాలక వర్గ సభ్యులు తోటి ఉద్యోగిపై కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేసిన భీరప్పపై చర్యలు తీసుకోవాలని మంగళవారం డిసిఒకు పిర్యాదు చేశారు.కాగా భీరప్ప భార్య వేణుపై తాండూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారని తెలిసింది.

## అందరి సహకారంతో గ్రామం అభివృద్ధి

### - సైబేజ్ ఆశా డైరెక్టర్ రీతూనతన్




సైబేజ్ ఆశా డైరెక్టర్ రీతూనతన్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ కవితవెంకటదాసు తదితరులు

**పూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :**
అందరి సహకారంతో గ్రామం అభివృద్ధి చెందుతుందని సైబేజ్ ఆశా డైరెక్టర్ రీతూనతన్ పేర్కొన్నారు.గత సంవత్సరం పూడూరు మండలం పరిధిలోని సిరిగాయపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న సైబేజ్ ఆశావారి ఆద్వర్యంలో గ్రామాభివృద్ధికోసం కేటాయించిన రూ. 33లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను మంగళవారం సర్పంచ్ కవిత వెంకటదాసుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులంతా సంఘటితంగా ఉండి నూతన పద్దతుల ద్వారా ప్రత్యాన్మయ పంటలను సాగుచేస్తే అధిక దిగుబడితో పాటు మంచి లాభాలువచ్చే అవకాశం ఉందని వివరించారు.మహారాష్ట్రలో 1995లో ప్రారంభమైన ఈ సంస్థ అక్కడ 61 గ్రామాలను దత్తత తీసుకొని ఆయా గ్రామాల్లో అంతర్గతరోడ్లు,మురుగునీటి కాలక్వల నిర్మాణంతోపాటు వ్యవసాయాభివృద్ధికోసం రైతులకు సలహాలు సూచనలతోపాటు ఆర్థికసహాయం అందించడం జరిగిందని వివరించారు. అదే విధంగా హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కరోనా సమయంలో మృతిచెందిన వారి పిల్లలు సుమారు 100మందిని చదివిస్తున్నామని తెలిపారు.సిరిగాయపల్లిలో చెక్‌డ్యాంలు నిర్మించామని,పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సంస్థద్వారా స్కాలర్‌షిప్‌లు అందేలా చూస్తానని వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో మరికొన్ని మారుమూల గ్రామాలను తాము త్వరలో దత్తత తీసురునే అవకాశం ఉందన్నారు. సర్పంచ్ కవిత వెంకటదాసు మాట్లాడుతూ హెల్త్‌క్యాంపులతోపాటు గ్రామామాభివృద్ధికి కృషిచేసిన సైబేజ్ ఆశా సంస్థకు,సహకరించిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మను పాటలతో నృత్యాలను చేశారు.అంతకుముందు సోమన్‌గుర్తి గ్రామంలో సైబేజ్ ఆశా సంస్థ నిధులతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని,కంప్యూటర్ రూంను సర్పంచ్ సంధ్యాభాస్కర్‌రెడ్డి,ఎంఈఒ హరిశ్చంద్రతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో,ఉప సర్పంచ్,విష్ణు వర్ధన్‌రెడ్డి, సురేష్, సీతారాంరెడ్డి,లక్ష్మి,రాంభూపాల్,నర్సిలు,వెంకటేష్,తిర్మలయ్య,సత్యనారాయణ,శ్రీనివాలస్ బాలు,నరేష్,ఉపాధ్యాయులు,యువజన,మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణకు కృషి చేద్దాం



మెట్లబావి పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**కొడంగల్,ఏప్రిల్ 18ప్రభాతవార్త**
చరిత్ర తెలియజేసే పురాతన కట్టడాల పరిరక్షణకు కృషి చేద్దామని మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అన్నారు.అంతర్జాతీయ పురాతన కట్టడాల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ మున్సిపల్ రెండో వార్డులోని గాడిబాయి శివాలయం వందల ఏళ్ళ చరిత్ర గల మెట్ల బావి లోపల పరిసరాలతో పాటు బావి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచినట్లు తెలిపారు.బావి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు.భావి తరాలకు మెట్ల బావి చరిత్ర తెలియజేసేలా పురావస్తు శాఖ అధికారులు మెట్ల బావి సుందరీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రోటోకాల్ ఏది...?

### - ఎమ్మెల్యే తీరుపై ఇద్దరు సర్పంచ్‌లు,ఒక ఉపసర్పంచ్ అసంతృప్తి

**బషీరాబాద్,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:**
తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేపట్టిన పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మాయి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.వేదికపై ఉన్న సర్పంచ్ నారాయణ,ఉప సర్పంచ్ మల్లేష్ ను పక్కకు నేట్టి నాయకులు చెక్కుల పంపిణీ చేయటంపై సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కొత్లాపూర్ సర్పంచ్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ గ్రామంలో నాయకులు సమావేశం ఏర్పాటు చేసినట్లు కొత్లాపూర్ సర్పంచ్ రవీందర్ తెలిపారు.స్థానిక నాయకులు తమ తీరును మార్చుకోవాలని ప్రోటోకాల్ ప్రకారం ముందుగా సర్పంచ్‌లకు,ఉప సర్పంచ్ లకు గౌరవించాలని కోరుతున్నారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలి

### -మాజీ డీసీసీబి చైర్మన్ లక్ష్మారెడ్డి




మాట్లాడుతున్న పి.లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
తట్టెపల్లి పరిసరా గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు తట్టెపల్లిని మండల కేంద్రంగా వెంటనే ప్రకటించాలని మాజీ డీసీసీబి చైర్మెన్, ప్రస్తుత పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తాలో చేపట్టిన రిలే నిరహరదీక్షకు పి.లక్ష్మారెడ్డి మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్బంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంతంతో పాటు గిరిజనులు ఎక్కువగా ఉండే తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిందేనని అన్నారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో ఎందుకు నిర్లక్షం వహిస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటక బార్డర్‌కు దగ్గర ఉన్న తట్టెపల్లి ప్రాంతం అభివృద్దికి నోచుకోవడంలేదని ఆందోళన వ్యక్తంచేశారు. సిఎం కేసిఆర్ హయంలో ఎన్నో మండలాలను చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం తట్టెపల్లిని కూడా మండల కేంద్రంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి కార్యవర్గ సభ్యులు యంపిటిసి శంకర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, సొసైటి మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, మాజీ సర్పంచ్ గేమ్యానాయక్, ఉపసర్పంచ్ కిష్టప్ప, జగన్, గఫార్, రాహుల్, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సందేశాలే శాంతికి మార్గం : తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి



రంజాన్ కిట్లను అందజేస్తున్న తహసిల్దార్

**పెద్దేముల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
రంజాన్ ఆధ్యాత్మిక మాసం ముస్లీం ప్రజలకు మంచి సందేశాలతో పాటు శాంతికి మార్గాన్ని చూపెడతాయని తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేద ముస్లీంలకు అందజేయవలసిన రంజాన్ కిట్లను మంగళవారం తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఆర్ఐ రాజిరెడ్డి ఆయా గ్రామాల ముస్లీం పెద్దలకు అందజేశారు. ఈ సందర్బంగా తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 37 గ్రామపంచాయతీలకు గాను 250 కిట్లు ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. రంజాన్ తోఫాలను ఆయా గ్రామాలలో సర్పంచ్, మజిద్ సదర్‌తో పాటు పెద్దల సమక్షంలో అందజేయాలని అన్నారు. ప్రతి యేటా తెలంగాణ ప్రభుత్వం ముస్లీం, క్రిష్టియన్‌లతో పాటు అన్ని కులాల ప్రజలకు కిట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. బుధవారం నుంచి అన్ని గ్రామాలలో కిట్లను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు శిబ్లి, ఆజంఖాన్, జమాల్, ఇబ్రాహీం, మౌలానా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**ధారూర్ ఏప్రిల్18,ప్రభాతవార్త :**
రంజాన్ పవిత్ర మాసంలో విందులు హిందూ,ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.మంగళవారం ధారూర్ మండలంలో స్టార్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని,ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు.రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ధారూర్ మండల అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,ముస్లింసోదరులు ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు అభినందనీయం: పావని

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్‌లో 54 రోజులుగా ప్రజలకు నేత్ర పరీక్షలు చేసి కళ్లజోళ్లు, చుక్కల మందులు అందజేసిన నేత్ర వైద్యులు, సిబ్బంది సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో సేవలు అందించిన పిహెచ్‌ఎన్ విమలరెడ్డి, డాక్టర్ శ్రేయ, అప్తమాలజిస్ట్ శిరీషలను శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో పట్టణంలోని 90 శాతం ప్రజలు కంటి చికిత్స, అద్దాలు పొందారని ఆమె పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓపికగా పరీక్షలు జరిపి వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, అంజనేయులు, మల్లేశ్, జహంగీర్, రవీందర్, మేనేజర్ అంజిరెడ్డి, ఎఎన్ఎంలు రాజేశ్వరీ, విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు దుర్గ, మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్‌టవర్ పనులు నిలిపివేయాలని వినతి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ మేడపాటినగర్‌లో ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్‌ను వెంటనే నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కాలనీవాసులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్లు 130, 131లలోని మేడపాటినగర్‌లో ఓఇంటి పైన సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్నారని వారు అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డికి తెలిపారు. సెల్‌టవర్ రేడియేషన్ ప్రభావంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కల్గే ఆస్కారముందని, స్థానికంగా అంగన్‌వాడీ, ఉర్దూమీడియం పాఠశాలలు ఉన్నాయని పిల్లల ఆరోగ్యంపై ప్ర భావం చూపుతుందన్నారు. జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించకుండా తగి న చర్యలు తీసుకోవాలని వారు ఏసీకి విజ్ఞప్తి చేశారు. ఘట్‌కేసర్ సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యురాలు అబ్బగోని మీనా,జగదీష్, వేణు, కాలనీవాసులు పాల్గొన్నారు.

